## 29న నిర్వహించే సడక్ బంద్‌ను జయప్రదం చేయాలి

**చేర్యాల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ఈనెల 29న నిర్వహించే సడక్ బంద్‌ను జయప్రదం చేయాలని జేఏసి మండల కన్వీనర్ మాజీ సర్పంచ్ బొమ్మగోని అంజయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మండలంలోని ముస్త్యాల గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని అందుకు వీరన్నపేట గ్రామ ప్రజలు కూడా పాల్గొని విజయవంత చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసి కో కన్వీనర్ కొంగరి వెంకటమావో, జేఏసి గ్రామ కన్వీనర్ మంజ మల్లేశం, పైస లింగం, అరిగే బాలయ్య, ఎలికట్టె నామ్దేవ్, బింగి చంద్రం, ఎలికట్టె నాగేశ్వర్, అరిగే సత్తయ్య, బింగి బీరప్ప తదితరులు ఉన్నారు.

**సడక్ బంద్‌కు తెలంగాణ రైతు రాజ్యం సమితి మద్దతు...**

ఈనెల 29న నిర్వహించే సడక్ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ జడ్జి తరిగొప్పుల మహేందర్ తెలిపారు. ఈ బంద్‌కు తెలంగాణ రైతు రాజ్యం సమితి పూర్తి మద్దతు తెలుపుతుందని ఆయన పేర్కొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత రెండు రోజులుగా ఆశా వర్కర్లు మెదక్ పట్టణంలోని తపాలా కార్యాలయం చౌరస్తా వద్ద నిరవధిక సమ్మె చేస్తున్నారు. మంగళవారం ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి. బస్వ రాజు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషకాలను 18 వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. హెల్త్‌కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్, ఆద్యోగ భద్రత సౌకర్యాలు ఆశాలకు ప్రభుత్వం కల్పించాలన్నారు. ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలను ఆశాలకు వర్తింప జేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు, ప్రమాద భీమా 5 లక్షలు ఇవ్వాలన్నారు. లేప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించి వాలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరె నెలల పీఆర్సీ ఏరియాస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారుఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించి వెయిటేజ్ మార్కులు నిర్ణయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, నాయకురాళ్లు స్వప్న, రాణి, పద్మ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

## మహిళా సాధికారత సిఎం కెసిఆర్ లక్ష్యం

**మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి**

**తొగుట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** మహిళా సాధికారత సిఎం కెసిఆర్ లక్ష్యమని.. అభివృద్ధి..సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుం దని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తొగుట మండల కేంద్రంలోని రాంపూర్ మదనానంద శారదా క్షేత్రంలోని ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళా సాధికారత లక్ష్యంగా సిఎం కెసిఆర్ అధ్వర్యంలో పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్ కోసం పోరాటం సాగించడంతో జాతీయ ఉద్యమంగా మారి పార్లమెంటులో అమలు చేయడం జరిగిందన్నారు. గతంలో స్వయం సహాయక సంఘాలకు రూ. 5 లక్షల రుణం ఇచ్చేవారని నేడు సిఎం కెసిఆర్ అదేశాల మేరకు రూ.20 లక్షల వరకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు మరింత స్వయం సమృద్ధి సాధించడానికి మరింత సహకారాన్ని అందిస్తామన్నారు. వడ్డీ లేని రుణాలు కూడా త్వరలోనే విడేదల చేస్తామన్నారు. మహిళా సంఘాల మహిళలకు బీమా సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మహిళా భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ మనోహరరావు, ఎపిడి రవీందర్, డిపిఎం రాజయ్య, ఎంపిడిఓ శ్రీధర్, ఎపిఎం ముగ్దుమ్ అలీ, మండల మహిళా అధ్యక్షురాలు స్వప్న, బంగారయ్య, మహిళా సంఘాల ప్రతినిధులు, అనంతరం స్పటిక లింగేశ్వరాలయంలో ఎంపి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధల, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి

**మంత్రి హరీష్‌రావు**



సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్ధిపేట రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** స్వచ్ఛ సిద్దిపేటలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరవలేనివని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్ధిపేటలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం విశ్రాంత ఉపాధ్యాయుడు మాధవరెడ్డి దంపతుల అధ్వర్యంలో 300 మంది పారిశుధ్య కార్మికులకు వాటర్ బాటిల్స్, దుప్పట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలకు సిఎం కెసిఆర్ గౌరవాన్ని ఇస్తున్నారని తెలిపారు.

**సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన**

అనంతరం పట్టణంలోని 19,37, 20, 39,1,40 వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా శంకు స్థాపనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, కమిషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్లు సాకి బాల్‌లక్ష్మీ అనంద్, గ్యాదరి రవీందర్, రియాజ్, దీప్తి నాగరాజు, విజయేందర్‌రెడ్డి, తాడూరి సాయిఈశ్వర్‌గౌడ్, పార్టీ శ్రేణులు గూడాల శ్రీకాంత్‌గౌడ్, సాకి అనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



ఐలమ్మ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సీపీ, పోలీసు అధికారులు

**సిద్ధిపేట రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** సీపీ కార్యాలయంలో మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె చిత్రపటానికి సీపీ శ్వేత, పోలీసు అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీ శ్వేత మాట్లాడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా వీరనారి చాకలి ఐలమ్మ దొరలపై పోరాటి మహిళ శక్తికి స్ఫూర్తిదాయకమని అమె కొనియాడారు. చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు అందె శ్రీనివాస్‌రావు, మల్లారెడ్డి, యాదమ్మ, రఘుపతిరెడ్డి, ప్రసాద్, ధరణికుమార్, సిబ్బంది జమిల్‌పాషా, ఫయాజుద్దీన్, అబ్దుల్ అజాద్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు రహిత సమాజాన్ని నిర్మిద్దాం : డా సంతోషిలత

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 26,ప్రభాతవార్త :** కుష్టువ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దామని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ సంతోషిలత అన్నారు. మంగళవారం మండలంలోని మీర్జాపూర్‌గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అనుమానిత కుష్టువ్యాది మచ్చలను పరీక్షించారు. ఆసుపత్రి పరిధిలో ఉన్న కుష్టువ్యాధిగ్రస్తుల రికార్డులు, రిపోర్టు లను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బంది, ఆశా కార్య కర్తలు,ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. కుష్టువ్యాధి మొదటిదశ మొద్దుబారిన మచ్చలకు మందులు వాడితే అంగవైకల్యం కలగకుండా జీవంచవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టీం మెంబర్స్ లోకేందర్, నర్సారెడ్డి, అరుణ, డిపిఎంవోలు కృపల, అలియా, హన్మరెడ్డి ఎపిఎమ్‌వో లక్ష్మణాచారి, పిహెచ్‌సి వైద్యాధి కారి డా నికిత, హెఈవొ సంపత్‌కుమార్, సిబ్బంది సౌందర్య, కనుకయ్య, ఎలగొండమ్మ, రవిందర్‌రెడ్డి, ఏఎన్ఎమ్ చింతకింది రేణుకతో పాటు ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




వైద్య సిబ్బందితో పరిశీలకులు

# కేంద్రం నుంచి లక్ష కోట్లు రావాలి

## త్వరలో ఉద్యోగులకు కొత్త పిఆర్‌సి

**మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన లక్ష కోట్లు కేంద్ర ప్రభుత్వ పక్షపాత ధోరణి వల్ల రావడం లేదని కేంద్రం తీరుపై ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని టిటిసి భవన్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రంలో తప్ప 71 శాతం ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఫిట్‌మెంట్ ఇచ్చిన ప్రభుత్వం లేదన్నారు. త్వరలో సిఎం కెసిఆర్ కొత్త పిఆర్‌సిని వేయనున్నారని ఉద్యోగులకు తీపికబురు చెప్పారు. అతి తక్కువ వేతనాలు ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఉన్నాయని చూసేందుకు వెజ్ గవర్నమెంట్ కానీ చేసేందుకు నాన్‌వెజ్ గవర్నమెంట్ అంటూ బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. విద్య సమాజంలో గొప్ప మార్పునకు నాంది పలుకుతుం దని మంచిని ప్రేమించి మా ప్రభుత్వాన్ని మమ్మల్ని దీవించాలన్నారు.

**క్రీడలతో ఒత్తిడిని తట్టుకునే శక్తి...**

క్రీడలతో ఎలాంటి ఒత్తిడినైనా తట్టుకునేశక్తి వస్తుందని.. ఒత్తిడి తట్టుకుని ముందుకు సాగేలా క్రీడలు జీవితంలో ఎంతగానో దోహదం చేస్తాయని ప్రతి విద్యార్థి క్రీడల్లో భాగస్వామ్యమై బాగా అడి విజయాలు సాధించాలని మంత్రి హరీష్‌రావు అన్నారు.




రైతు బజారులో రైతులకు డిజిటల్ క్రెడిట్ కార్డుల పంపిణీ చేస్తున్న మంత్రి హరీష్‌రావు

సిద్దిపేటలోని పరేడ్‌లో మంగళవారం 67వ సిద్దిపేట క్రీడా సమాఖ్య 2023-24 జిల్లా స్థాయి పాఠశాలల అటల పోటీలను ఆయన జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. త్వరలోనే సిద్దిపేట స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ కోసం రూ. 11 కోట్లు విడు దల చేయడం జరుగుతుందన్నారు. విద్యతో పాటు క్రీడలు అంతే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజనర్సు, సాయిరాం, గూడాల శ్రీకాంత్‌గౌడ్, పిఈటీలు పాల్గొన్నారు.

**సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ**

జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 153 మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్, నంగునూర్ మండలంలోని 49 మందికి కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను మంత్రి హరీష్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మకుండా పని చేసే ప్రభుత్వాన్ని దీవించాలన్నారు.

**రైతు బజారులో డిజిటల్ క్రెడిట్ కార్డుల పంపిణీ**

జిల్లా కేంద్రంలోని రైతు బజారులో మంగళవారం డీజీ-మండి, డిజిటల్ రైతు బజారుగా మార్పునకై యూనియన్ బ్యాంకు అధ్వర్యంలో రైతులకు డిజిటల్ క్రెడిట్ కార్డులను పంపిణీచేసి మాట్లాడారు. రైతు బజారు ఇటు ప్రజలకు అటు రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందన్నారు. రైతులు యూనియన్ బ్యాంకు క్రెడిట్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి, యూనియన్ బ్యాంకు అధికారులు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.




మున్సిపల్ సాధారణ సమావేశం దృశ్యం

## బతుకమ్మ,దసరా వేడుకల ఏర్పాట్లకు రూ 11లక్షల98వేలు

**-మున్సిపల్ సాధారణ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం**

**హుస్నాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** మున్సిపాలిటీలో చిన్నబతుకమ్మ, పెద్దబతుకమ్మ వేడుకలతోపాటు దసరా వేడుకల ఏర్పాట్లకు రూ 11 లక్షల 98వేల రూపాయలు ఖర్చు చేసేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మాణం చేసి ఆమోదించింది. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో చిన్నబతుకమ్మ, పెద్ద బతుకమ్మ, దసరా ఏర్పాట్లతో పాటు వినాయక నిమజ్జన ఏర్పాట్లకు రూ 99 వేలు, ఎల్లమ్మ చెరువు కట్టపై కాకతీయుల నాటి తూముల సుందరీకరణకు రూ 25వేలతో పాటు మరో 26 అంశాలపై కౌన్సిల్ ఆమోదిస్తూ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు సన్మానం



బక్కి వెంకటయ్య దంపతులకు సన్మానం చేస్తున్న దృశ్యం

**దుబ్బాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని అక్బర్‌పేట భూంపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు మంగళవారం హైదరాబద్‌లోగల వారి నివాసంలో మర్యాదాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ బక్కి వెంకటయ్యకు తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషకరమని బక్కి వెంకటయ్యకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. బిఆర్ఎస్ నాయకులు బక్కి వెంకటయ్యకు పుష్పగుచ్చం అందజేసి గొంగడితో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశం, అక్బర్‌పేట భూంపల్లి మాజీ సర్పంచ్ రాములు, ఉపసర్పంచ్ నరేష్, కుర్మ సంఘం జిల్లా సెక్రటరీ చౌదర్‌పల్లి మహంకాళి, అక్బర్‌పేట భూంపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మండల కుమార్, లక్ష్మణ్, యాదగిరి, రాజు తదితరులు ఉన్నారు.

**సాయిబాబా గుడిలో వినాయకుడికి ప్రత్యేక పూజలు**

**దుబ్బాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** అక్బర్‌పుట భూంపల్లి మండలంలో చిట్టాపూర్ గ్రామంలో సాయిబాబా గుడి వద్ద పెట్టిన వినాయకుడి దగ్గర ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగా రెడ్డి వారితో పాటు సాయిబాబా గుడి కమీటి సభ్యులు పెంటి కిషన్, గాజుల శ్రీనివాస్, గాజులు నవీన్, ఇర్కోటి సంతోష్ గౌడ్, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న రోల్ అబ్జర్వర్ క్రిస్టినా

## పారదర్శకంగా ఓటరు జాబితా

**ఓటరు జాబితా తుది పరిశీలకులు క్రిస్టినా జెడ్ చోంగ్తు**

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** బోసస్ ఓట్లపై వస్తున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులదే అని ఓటరు జాబితా తుది పరిశీలకులు క్రిస్టినా జెడ్ చోంగ్తు అన్నారు. సోమవారం మండల పరిధి మాందాపూర్ తండా, చిన్నశంకరంపేట పట్టణంలో జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసి ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఓటరు జాబితా తుది పరిశీలకులు క్రిస్టినా జెడ్ చోంగ్తు, జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడం చాలా కీలకం అని అన్నారు. నకిలీ ఓట్లు లేని ఓటరు జాబితా రూపకల్పనకు అధికారులు కృషి చేయాలని ఆమె సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ చంద్రశేఖర్ తదితరులున్నారు.

## కృషి, పట్టుదల ఉంటే విజయం మనదే

**-ఫారెస్ట్ కళాశాల డీన్ ప్రియాంక వర్గీస్**

**ములుగు, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):**

అందరిలో కృషి, పట్టుదల ఉంటే విజయం మన బానిస అవుతుందని ములుగు ఫారెస్ట్ కళాశాల డీన్ ప్రియాంక వర్గీస్ తెలిపారు. ఈనెల 23వ తేదీన సిద్దిపేట జిల్లాలో జిల్లా స్థాయి అథ్లెటిక్ సెలక్షన్ మరియు టోర్నమెంట్‌లో ములుగు ఫారెస్ట్ కళాశాలకు చెందిన 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో వివిధ అంశాలలో పాల్గొన్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి నాలుగు బంగారు పతకాలు, నాలుగు వెండి పతకాలు, రెండు కాంస్య పతకాలను సాధించారు. ఈ టోర్నమెంట్‌లో విజయం సాధించిన విద్యార్థులను మంగళవారం ములుగు ఫారెస్ట్ కళాశాలలో డీన్ ప్రియాంక వర్గీస్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృషి, పట్టుదలతోనే ముందుకు సాగి జిల్లా స్థాయిలో ఇంతటి విజయాన్ని సాధించి కళాశాలకు మంచి పేరు తేవడంపట్ల ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల జెడి శ్రీనివాస్, డిడి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పిడి శ్రీను, పిఈటి నరేష్ పాల్గొన్నారు.



విజయం సాధించిన విద్యార్థులతో ప్రియాంక వర్గీస్

# మహనీయుల జీవితాలు స్ఫూర్తిదాయకం

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:**

మహనీయుల జీవితాలు నేటితరానికి స్ఫూర్తిదాయకం అని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ప్రధాన భూమిక పోషించారని గుర్తు చేసుకున్నారు. పెత్తందార్ల అచాచకాలను ఎదురోడి ధైర్యంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అంతకుముందు కలెక్టరేట్ పక్కలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డిలు పూలమాలలు వేసి నివాళులు

## ఐలమ్మ జయంతి వేడుకలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్




మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

అర్పించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి జగదీష్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు నాఆల నగేష్, బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి బీరయ్య యాదవ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ అనంతయ్య, కల్లుగీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, కెవిపిఎస్ అధ్యక్షులు మాణిక్యం, డివిఎంసి సభ్యులు దుర్గా ప్రసాద్, పోలీస్ రామచందర్, కూలన వేణు, హరిహర ప్రసాద్, కొండల్ స్వామ, బిసి సంక్షేమ శాఖ అధికారులు, ఆయా కుల సంఘాల ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎం వెంకటేశ్వర్లు

**'వార్త'కు స్పందన**

## డ్రైవర్లను వేధించడం లేదు : డిఎం

**హుస్నాబాద్, సెప్టెబంరు 26, ప్రభాతవార్త :** చెప్పినట్లు పనిచేయండి లేకుంటే ఉద్యోగం వదిలి వెళ్లండంటూ మంగళవారం 'వార్త'లో ప్రచురితమైన కథనంలో ఎలాంటి వాస్తవం లేదని ఆర్టీసి డిపో మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు వివరణ ఇచ్చారు. మంగళవారం డిపోలో ఆయన మాట్లాడుతూ డ్రైవర్లను వేధిస్తున్నట్లు చెప్పడం నిజం కాదన్నారు. వారు ఆరోపిస్తున్నట్లు టిమ్‌మిషన్‌తో మినీ బస్‌లనే వారికి ఇస్తూ మోడల్ స్కూల్‌కు పంపిస్తున్నామని, ఎలాంటి డబుల్ డోర్ బస్‌లను వినియోగించడంలేదని స్పష్టం చేశారు. హుస్నాబాద్ డిపో నుండి నాలుగు బస్‌లను మోడల్ స్కూల్‌కు పంపిస్తున్నామని చెపుతూ ఇదీ డ్రైవర్లు ఇష్టపూర్వకంగానే వెళుతున్నారని ఆయన తెలిపారు. హుస్నాబాద్ డిపోలో ఐదేళ్లుగా పనిచేస్తున్న సీనియారిటీ, విద్యార్హత వున్నవారికి శిక్షణ ఇచ్చి విధులకు పంపించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలలో 300 కిలో మీటర్లు తిరగాల్సిన బస్‌లుంటాయని, కానీ హుస్నాబాద్ బస్ డిపోలో కేవలం 130 కిలోమీటర్లు మాత్రమే తిప్పుతున్నామని ఆయన వివరించారు. ఈ నాలుగు బస్‌లూ వారానికి రెండు రోజులు మాత్రమే డ్రైవర్లు డ్యూటీ చేయాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ఇదీ వారికి నచ్చితేనే పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇదికూడా ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటల డ్యూటీలు ఉంటాయని, వీరికి అదనంగా ఎలాంటి డ్యూటీలను ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. ఇదంతా హుస్నాబాద్ డిపో అభివృద్ధికేనని డిఎం వెంకటేశ్వర్లు వివరించారు.

## రైతు రుణమాఫీలో గందరగోళానికి తెరదించాలి

**-రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య**



మాట్లాడుతున్న కూరాకుల రాజయ్య

**కొండాపూర్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** గత శాసన సభ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతుల పంట రుణాల మాఫీ హామి నేటకికి పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కూరాకుల రాజయ్య ఆరోపించారు. రైతులకు హామి చేసి 5 సంవత్సరాలు గడియవస్తున్నా మాఫీ చేయకపోవడం రైతులను మోసం, దగా చేయడం కాదా అని ప్రశ్నించారు. సిఎం కేసిఆర్ చేసినప్రకటనలతో రైతులు నిత్యం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని విచారం వ్యక్తం చేశారు. బ్యాంకులకు చేరిన రైతులకు బ్యాంక్ అధికారులు కుంటి సాకులు చూపుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. 1 లక్ష రుణమాఫికి పూర్తి స్థాయిలో మాఫీచేసి ఈ పాటికే అప్పుడు తీర్చిన రైతులకు సదరు డబ్బులను వారి వారి ఖాతాల్లో నేరుగా జమచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశం, నాయకులు రాజు, మల్లయ్య, రైతులు బాలయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి దొంగిలించిన వ్యక్తి అరెస్టు

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలోని మొదటి అడిషనల్ కోర్టు హాల్ నుంచి గంజాయిని దొంగలించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి కథనం ప్రకారం... కోర్టు హాల్‌లో కేసుకు సంబంధించిన గంజాయి బస్తాను ఉంచగా ఈ నెల 16వ తేదీన నుంచి 19వ తేదీ మధ్యలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించాడు. కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నిందితుబొ షూ మార్క్స్ అధారంగా, సిసి పుటేజి ఆధారాలతో సంగారెడ్డికి చెందిన నిందితుడు షేక్ మహబూబ్ (50)ను మంగళవారం అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా గంజాయి బస్తాను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడన్నాడు. నిందితుడిని అదుపులోకి తీసుకుని గంజాయి బస్తాను స్వాధీనం చేసుకుని నిందితుడని రిమాండ్‌కు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు శ్రీధర్‌రెడ్డి వివరించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కొల్చారం, సెప్టెంబర్26 ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దేవుని వెంకటాపూర్ గ్రామంలో జరిగింది. ఎస్ఐ మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం.. దేవుని వెంకటాపూర్ గ్రామానికి చెందిన నెల్లి సంగమేశ్వర్ (35) ఆదివారం ఇంటి పైకప్పు పైకి ఎక్కి రేకులు సర్దుతుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మరణించాడు. మృతుని భార్య మానస ఫిర్యాదు మేరు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

## ఏదులపల్లిలో పూరి గుడిసె దగ్ధం

**వెల్దుర్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని ఏదులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం ఏదులపల్లి గ్రామానికి చెందిన బొట్టె బుజ్జమ్మ నివాస పూరిగుడిసె ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో దగ్ధమైందన్నారు. బియ్యం, వంట సామాగ్రి, బట్టలు, 30 నగదు కాలి బూడిదైనట్లు తెలిపారు. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ జయభారత్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. బాధితురాలు బుజ్జమ్మను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.



దగ్ధమైన పూరిగుడిసె

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ : ఎమ్మెల్యే

**వెల్దుర్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తికోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మంగళ పర్తి గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దుర్గప్రసాద్, స్వామి, సత్యనారాయణ, ఎంపీటీసీ అడివయ్య, కృష్ణ, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రతే కాదు..ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి..

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, సెప్టెబంరు 26,ప్రభాతవార్త:** పారిశుధ్య కార్మికులు పట్టణ పరిశుభ్రతతో పాటు వారి ఆరోగ్యాలను సైతం కాపాడుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.మంగళవారం రోజున పట్టణ కేంద్రంలోని బస్తీ దావాఖానాలో సఫాయిమిత్ర సురక్ష శివర్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కార్య క్రమానికి హాజరై మాట్లాడుతూ పారిశుధ్యకార్మికులు అందరూ ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి కచ్చితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనిత శ్రీని వాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవిరవిందర్, స్వర్ణలత, పెరుక భాగ్యరెడ్డి, పున్న లావణ్యసది, చిత్తారి పద్మరవిందర్, మ్యాదరబోయిన వేణుయాదవ్, దొడ్డి శ్రీనివాస్, గోవిందు రవి, శ్రీనివాస్, రాజు, బొల్లి కల్పనశ్రీనివాస్, సరోజన, రత్న మాల, మిర్యాల రమేష్, వాల సుప్రజనవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన జింకల పర్వతాలు



పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన చేర్యాల మండల బీఆర్ఎస్ నాయకులు

**చేర్యాల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు సోమవారం పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాద్ ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసారు. చేర్యాల మండలంలో ఉన్న సమస్య లను ఆయనకు తెలియజేశారు. కలిసినవారు గ్రామశాఖ అధ్యక్షులు, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు : ఎమ్మెల్యే



కొర్విపల్లితండాలో బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అధి కారంలోకి వచ్చాకే గ్రామాలలో మౌలిక వసతులకు పెద్దపీత వేసిందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభించారు 1కోటి35 లక్షలతో బిటి రోడ్డు పనులు, అలాగే చందంపేట నుండి సూరారం వరకు 1 కోటి 75లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పట్లోరిరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనులను మోసం చేస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని గొప్పలు చెప్పుకొని, హడావిడిగా పంచా యతీ భవనాలకు భూమి పూజ చేసి ఇప్పటిదాక ప్రొసిడింగ్స్ ఇవ్వకుండా గిరిజనులను మోసం చేస్తున్నారని చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ నాయకులు ఆరోపించారు. సోమవారం వారు చిన్నశంకరం పేటలో మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్విని యోగం చేసిన రాష్ట్ర ప్రభుత్వం గిరిజన దినోత్సవం పేరుతో గిరిజన తండాలలో కొత్త గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజలుచేసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఏకగ్రీవంగా గెలిచిన సర్పంచులకు పది లక్షల రుపాయలు, గిరిజనబంధు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. ఇప్పుడు ఏ మోహం పెట్టుకొని గ్రామాలకు వచ్చి ఓట్ల అడుగుతారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో గిరిజనులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్యానాయక్, రుక్యా నాయక్, నర్సింలు నాయక్, సంగ్యా నాయక్,గోపి నాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

## శ్రీవిద్య పాఠశాలలో ఫైలేరియ పరీక్షలు

**పాపన్నపేట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** బోదకాలు రాకుండా ముం దస్తు చర్యలో భగంగా మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీ విద్య పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు ఫైలేరియా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో గత రెండు రోజులుగా విద్యార్థుల రక్త నమూనాలను సేకరించి ఫైలేరియా వ్యాధి పరీక్షలు చేశామన్నారు. ఆయా పాఠశాలల్లో విద్యను అర్జిస్తున్న ఆరు, ఏడు సంవత్సరాల విద్యార్థులకు పరీక్షలు చేయనున్నామన్నారు. కార్యక్రమలో ల్యాబ్ టెక్నిషియన్ పాండు, ఏఎన్ఎంలు ప్రమీల, విజయ, స్వప్న, గంగమణి, పాఠశాల ప్రిన్సిపాల్ రవీదర్, కరస్పాండెంట్ సుమన్, నితలాక్షప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా గురించి అవగాహన అవసరం

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** ఆరోగ్య మహిళా గురించి ప్రతి మహిళకు అవగాహన అవసరం అని డిఎమ్‌హెచ్‌వో చంద్రూ నాయక్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య మహిళా పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాలకు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి సాయి సింధూ, వైద్య సిబ్బంది ఉన్నారు.



చిన్నశంకరంపేటలో పిహెచ్‌సిని పరిశీలించిన డిహెచ్ఎంవో



మాట్లాడుతున్న మల్లేశం

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు పెరుగుతున్న మద్దతు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు రోజురోజుకూ పూర్తిస్థాయిలో మద్దతు లభిస్తుందని సీఐ టీయూ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి ఏ.మల్లేశం అన్నారు. అంగన్ వాడీ ఉద్యోగులు జిల్లా కేంద్రంలోని హైదారాబాద్ రోడ్డు ఎంపిడిఓ కార్యాల యం ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో 16వ రోజుకు చేరు కుంది. ఈసందర్భంగా అయన అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే సమ్మెను విచ్ఛిన్నం చేయ దానికి కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన పోరాటం చేసి హక్కులు సాధించుకుంటామన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనియెడల అందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గోపాల స్వామి, చొప్పరి రవికుమార్, అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం నాయకులు పద్మ, లక్ష్మీ, కళావతి, అరుణ, అంజమ్మ, రాజవ్వ, సరళ, కళవ్వ పాల్గొన్నారు.

**అశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి**

అశా కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల్‌స్వామి డిమాండ్ చేశారు. అశా కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె మంగళవారంతో రెండో రోజుకూ చేరుకుంది. ఈ సందర్భంగా అయన అశా కార్యకర్తల సమ్మెకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. అశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించేవరకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమం లో అశావర్కర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మీ, బాలమణి, విజయలక్ష్మీ,లలిత, కవిత, సంతోష, విజయ, పద్మ, సంరక్ష, యాదమ్మ పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు, సూచనల మేరకు మంగళవారం కందిలోని మైనార్టీ రెసిడెన్సియన్ పాఠశాలను న్యాయమూర్తి జె హన్మంతరావు ఆకస్మికం గా పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పిల్లలకు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకుని వారు భవిష్యత్తు బంగారు మయం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను సూచించారు. క్రమ శిక్షణతో విద్యార్థులు విద్యను ఆర్జించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలోని పరిసరాలను, భోజన శాలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



మర్కుక్‌లో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**మర్కుక్, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండలకేంద్రం మర్కుక్‌లో మంగళవారం రజక సంఘం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, రజకసంఘం అధ్య క్షుడు కరుణాకర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లింగ సత్యానారాయణ, పాపోళ్ల రాజు, నవీన్, బాబు, వంశీ, గణేష్, బాలరాజు, అశోక్, సంపత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

**ములుగులో...**

**ములుగు, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** పెత్తందారుల తలవంచి తెలంగాణ స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఏఎంసి చైర్మన్ జహంగీర్ కొనియాడారు. మంగళవారం ములుగులో చాకలి ఐలమ్మ 127వ జయంతిని పురస్కరించుకొని రజక సంఘం అధ్యక్షుడు దశరథ్ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్‌చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత, సాయుధ పోరాట వీరనారి, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని ఆమె తెలంగాణ రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సలీం, ఎంపిటిసిలు హరిబాబు, ప్రవీణ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, శ్రీనివాస్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పాపన్నపేటలో...**

**పాపన్నపేట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్పలు ఐలమ్మ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఐలమ్మ చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, నాయకులు నరేందర్‌గౌడ్, రజక సంఘం పట్టణ అధ్యక్షులు కడారి ప్రభు, మండల కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా యూత్ విభాగం ఉపాధ్యక్షులు వెంకటేశం, నాయకులు శివరాజ్, వెంకటేశం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గడీల పాలనను గద్దె దించుతాం : మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

**పాపన్నపేట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** గడీల పాలనను గద్దె దింపేం దుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఏకధాటిపైకి వచ్చి సైనికుల్లా పనిచేయల్సిన అవస రం ఉందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం నియంతలా పాలన కొనసాగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని మండి పడ్డారు. సబ్బండ వర్గాలకు బిఆర్ఎస్ చేసిన శూన్యమని దుయ్యబట్టారు. తెలంగాణను ఇచ్చిన సోనియా గాంధీ పట్ల సిఎం కేసిఆర్ చులనకైన మాటలు తగవని హెచ్చరించారు.

## కులవృత్తులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**-ఏఎంసి చైర్మన్ జహంగీర్, ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్**



ముదిరాజ్‌లకు చేపపిల్లలు అందజేస్తున్న ఏఎంసి చైర్మన్ జహంగీర్, ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్

**ములుగు, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** కులవృత్తులను ఆదుకుంటూ వారు ఆర్థికంగా ఎదిగేవిధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు భరోసాగా నిలుస్తూ వారికి చేయూత నిస్తున్నారని ఏఎంసి చైర్మన్ జహంగీర్, ఎంపిపి పెద్దబాల్ లావణ్య అంజన్ గౌడ్ తెలిపారు. మంగళవారం ములుగు మండలం వంటిమామిడి మార్కెట్ యార్డులో పలు గ్రామాలకు సంబంధించిన ముదిరాజ్ సంఘం నాయకులకు చేపపిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వృత్తులు అంతరించిపోతున్న క్రమంలో సిఎం కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి కులానికి వారి కులవృత్తులకు సంబంధించిన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి తోడ్పాటునందించడం చాలా అదృష్టంగా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, ఎంపిటిసి లింగ హరిబాబు, నాయకులు అర్జున్‌గౌడ్, అంజన్‌గౌడ్, మహేష్‌యాదవ్, శివరాములు, శ్రీనివాస్‌గౌడ్, బల్వంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు హాజరైన జడ్పీటిసి

**అక్కన్నపేట, సెప్టెంబరు 26,ప్రభాతవార్త :** మండలంలోని చౌడుతండాకు చెందిన దరావత్ తిరుపతినాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తండ్రి జుమ్లానాయక్ మంగళవారం మరణించగా విషయం తెలుసుకున్న జడ్పీటిసి భూక్య మంగశ్రీనివాస్ అంత్యక్రియలకు హాజరై జుమ్లానాయక్ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



దీక్షలో కూర్చున్న ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు

## చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

**చేర్యాల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని స్థానిక ప్రయివేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు తౌట రామాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ రిలే నిరాహార దీక్షలు మంగళవారం 16వ రోజు కావడంతో దీక్షలో పట్టణ ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల ఉపాధ్యాయులు కూర్చున్నారు. అనంతరం జేఏసి ఉద్య మానికి రూ.2016 వారి తరుపున అందజేశారు. దీక్షలో సంఘం ప్రధాన కార్యదర్శి కర్క మహేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి రాళ్ళబండి కనకాచారి, ఉపాధ్యక్షులు పోతన అనిల్ కుమార్ ఉపాధ్యాయులు కాపర్తి రాజేశం, మట్ట దేవేందర్‌రెడ్డి, ఇర్రి నర్సిరెడ్డి, లక్ష్మణ్, బాలకిషన్, అక్బర్ అలీ, నాగరాజు, నరేష్, రమేష్, వెంకటేష్, రవీందర్ రెడ్డి, ప్రవీణ్, రాజబాబు, అజర్ హుస్సెన్, శ్రీకాంత్, ఫరీద్, శ్యామల, అంబిక, పోతన అనిత, కళావతి, మౌనిక, సమీనా, బూర్గు శ్రీనివాస్, బాలకృష్ణ, వెంకటేష్ తదితరులు కూర్చోగా జేఏసి చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో, టిడిపి పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణరెడ్డి, జేఏసి మండల కన్వీనర్ బొమ్మ గోని అంజయ్యగౌడ్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు తడకలింగం, జేఏసి మండల నాయకులు ఈరి భూమయ్య, తాడెం ప్రశాంత్, చంద శ్రీకాంత్, అంబటి అంజయ్యగౌడ్, బండకింది అరుణ్‌కుమార్, పోతుగంటి ప్రసాద్, మేరిల్ల శ్రీనివాస్, తాడెం వెంకటస్వామి, బోయిన మల్లేశం, నీలం చింటు తదితరులు సంఘీభావం తెలిపారు.

## ఉపాధిహామీ సామాజిక తనిఖీ



మాట్లాడుతున్న ఎంపిపి పాండుగౌడ్

**మర్కుక్, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** మండల ప్రజా పరిషత్ కార్యా లయం ఎదుట మంగళవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని 16 గ్రామపంచాయతీల్లో మహత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి పాండుగౌడ్, ఏపిడి కౌసల్యాదేవిలు హాజరయ్యారు. అనంతరం ఒక్కో గ్రామంలో జరిగిన పనుల వివరాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్, స్థానిక సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్‌లు గాయత్రి బాల్‌నర్సయ్య, స్వరూప మల్లేశం, ఎంపిడిఓలు ఓబులేష్, వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, ఎంపిఓ లింగం, ఈసి రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులను వేధిస్తున్న వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్**

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** జోగిపేట ఎస్సీ కళాశాల వసతి గృహం విద్యార్థులపై వేదిస్తున్న వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భోజనం, బాత్‌రూంలు బాగా లేవని చెప్పిన 15 మంది విద్యార్థులను టార్గెట్ చేస్తూ వార్డెన్ విద్యార్థులను వేదిస్తున్నారని, ఫలితంగా విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపుకోవాల్సిన పరిస్థితి వస్తుందని విచారం వ్యక్తం చేశారు. వార్డెన్‌పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం అంబర్‌పేట గ్రామానికి చెందిన దుద్దు బాలమణి, లక్ష్మి, చరణ్‌లు మనోహరాబాద్ మం డలం రంగాయిపల్లి గ్రామంలో బోనాల పండుగకు వెళ్ళి ఆ గ్రామ చెరువులో పడి మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.30 వేల ఆర్థికసహాయం అందించారు. మృతులలో ఇద్దరికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వైభవంగా శ్రవణ నక్షత్ర విశేష పూజలు

**వర్గల్, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** వర్గల్ శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర క్షేత్రంలో మంగళవారం శ్రవణ నక్షత్ర విశేష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శ్రవణ నక్షత్ర వేడుకలకు అంకురార్పణ చేశారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారికి విశేష అభిషేకము, లక్ష తులసి అర్చన, రాజోపచార, ప్రత్యేక భజన, అలంకరణ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు దాచేపల్లి వెంకటకృష్ణ, బొమ్మిడాల సత్యనారాయణ, గంగిశెట్టి సుధాకర్, వాసు గ్రూప్స్ చైర్మన్ వాసు, వేద పండితులు నాగరాజశర్మ, వంశీశర్మ, జోషి హరీష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**గజ్వేల్/జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కుర్రె సాయిరెడ్డి, ప్రజ్ఞాపూర్ రజక సంఘం అధ్యక్షుడు మెతుకు నర్సింలు, గౌరవ అధ్యక్షుడు మెతుకు శ్రీనివాస్, క్యాషియర్ ఆంజనేయులు, మెతుకు బాలమల్లు, రాములు, దశరథం, సిహెచ్.దుర్గయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్‌లో...**

చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను జగదేవ్‌పూర్‌లో మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి రాజకీయ నాయకులు, రజక సంఘం నాయకులు నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, స్థానిక సర్పంచ్ కొత్త లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, రజక సంఘం మండల అధ్యక్షుడు ఎల్లేశ్, పిఏసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, బుద్ద సత్యం, జైభీమ్ యూత్ గౌరవ అధ్యక్షుడు మచ్చ మహేష్, నాయీబ్రాహ్మణ సంఘం నాయకుడు సిరిసిల్ల ప్రసాద్, మండల రజక సంఘం గౌరవ అధ్యక్షుడు అక్కారం నర్సింలు, రాచకొండ యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్, కోశాధికారి రాచకొండ బాల్‌నర్సయ్య, వివిధ గ్రామాల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, సెప్టెంబర్ 26ప్రభాతవార్త:** నర్సాపూర్‌లో తెలంగాణ వీరమాత చాకలి ఐలమ్మ 128 వ జయంతిని నర్సాపూర్ రజక సంఘం అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 128 వ జయంతి సందర్బంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,. ఈసందర్బంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధీరత్వం అందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆమె చూసిన బాటలో అందరు పయనించాలని ఆయన సూచించారు. ఈమేరకు నర్సాపూర్‌లో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా జరుపుకున్నారు,. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తో పాటు జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** ఉద్యోగ భద్రత కల్పిం చాలని కోరుతూ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు సోమవారం మం డల సూపరింటెండెంట్ అశోక్‌కు సమ్మె నోటిసును ఇచ్చారు. వారు మాట్లా డుతూ ఏళ్లతరబడి పంచాయతీల్లో పనిచేస్తున్నామన్నారు. తక్కువ వేతనా లతో కుటుంబపోషన భారంగా మారుతోందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి పే స్కేల్ అమలుచేయాలని, దిగవ శ్రేణి సహాయకులుగా గుర్తించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని, ఆరోగ్య భీమా, భద్రత కల్పించాలని, ఉద్యోగులు ఎవరైనా మరణిస్తే వారి కుటుం బంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించాలని కోరారు.

## నిమజ్జనంలో డిజెలకు అనుమతి లేదు : సిఐ

**హుస్నాబాద్, సెప్టెంబరు 26,ప్రభాతవార్త :** వినాయక నిమజ్జనంలో డిజెలకు అనుమతిలేదని సర్కిల్ పరిధిలో వినాయక మంటపాల నిర్వాహ కులు డిజెలు పెట్టకుండా పోలీసులకు సహకరించాలని హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని సిఐ కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని హుస్నాబాద్,కోహెడ,అక్కన్నపేట మండలాల వినాయక మంటపాల నిర్వాహకులతో నమజ్జనం పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ తొమ్మిది రోజులు భక్తి శ్రద్దలతో పూజించిన గణేష్ నిమజ్జనాన్ని భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని (నేడు,రేపు) బుధ, గురు వారాలు నిమజ్జనాలు ఉన్నందున సర్కిల్‌లో ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు ఎదురవకుండా ఉండేందుకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ గణేషుని మంటపంలో అన్నదానం

**హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబరు 26,ప్రభాతవార్త :** పట్టణంలోని గణేషుని మంటపాన్ని మంగళవారం రోజున 20వ వార్డు కౌన్సిలర్ వాల సుప్రజనవీన్ రావు సందర్శించి ప్రూజలు నిర్వహించారు.అనంతరం సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించి వచ్చిన భక్తులకు స్వయంగా వడ్డించారు. అనంతరం ఎనమిది రోజులు పూర్తి చేసుకున్న గణపతికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నిరుపేద అర్యవైశ్యులను అదుకోవడానికి అర్యవైశ్య మహాసభ

## కుట్టుమిషన్లు పంపిణీ



కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న అర్యవైశ్య మహాసభ నాయకులు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** పేద ఆర్య వైశ్యులను ఆదుకోవడానికి ఆర్యవైశ్య మహాసభ ముందుంటుందని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్ అన్నారు. జిల్లా అర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేటలోని ఆర్యవైశ్య భవనంలో ఇద్దరు పేద అర్యవైశ్య మహిళలకు సముద్రాల హరినాథ్ జగదేవాపూర్ సహకారంతో కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు ఏదైనా ఇబ్బంది వచ్చినప్పుడు, కుటుంబ పోషణకు సభ్యుల సహకారంతో అదుకోవడానికి కృషిచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో ఆర్యవైశ్య మహాసభ నాయకులు తడక లింగమూర్తి, మాంకాల నవీన్ కుమార్, అత్తెల్లి లక్ష్మయ్య, గంప కృష్ణమూర్తి, చింత ప్రసాద్, గరిపల్లి రామ చంద్రయ్య, కూర శ్రీనివాస్, జూలకంటి భాస్కర్, మాంకాల శ్రీధర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** మండలపరిధి గవ్వలపల్లి గ్రామానికి చెందిన భూపాల క్రిష్ణ రోడ్డు ప్రమాదంలో మరణించగా ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి 5వేల ఆర్థిక సహాయం పంపగా మండలాధ్యక్షుడు రాజు అందించారు. పార్టీ సభ్యత్వం ఉన్నందున 2లక్షల ఇన్సురెన్స్‌ను అందించడానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన భ్యాగరి సుధాకర్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

## మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం

**మర్కుక్, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన బైండ్ల శంకర్ రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ఆర్‌విఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. విషయంతెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రంలు మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు మాజీ యూత్ మండల అధ్యక్షుడు కరుణాకర్, నాయకులు మేకల శ్రీనివాస్, వార్డు సభ్యులు గణేష్, చెక్కలి రాములు, మల్లేశం, కనకయ్య, రమేష్, తాడెం బాబులు ఉన్నారు.

## స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలి

**-ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్**

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రసాద్ మాట్లాడుతూ గత ఆరు మాసాలుగా బకాయి పడ్డ వేతనాలను వెంటనే స్వీపర్లకు చెల్లించాలన్నారు. 75 సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టులను, స్వీపర్ల పోస్టులను,టెక్నీషియన్ పోస్టులను ప్రస్తుతం పని చేస్తున్న స్వీపర్స్, మధ్యాహ్న భోజనం కార్మికులను నియమించాలని సూచించారు. దసరా పర్వదినం నుంచి ప్రారంభం కానున్న ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పాఠశాలలోనే విద్యార్థులకు స్వీపర్లు, మధ్యాహ్న భోజనం కార్మికులతోనే వేడి వేడిగా వడ్డించేలా చర్యలు తీసుకోవా లన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి బి లక్ష్మి, బి గోపాల్, బి.మంజుల, ఆర్ స్వప్న, ప్రభావతి, అంజమ్మ, సురేఖ, మాణెమ్మ, రేణుక, చిట్టెమ్మ, లక్ష్మి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

### పుల్కల్ చెరువుల్లో 80వేల చేప పిల్లలు

**సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్ లోని రెండు చెరువుల్లో 80వేల చేప పిల్లలను మత్స్య సహకారం సంఘం అధ్యక్షులు మన్నే చంద్రయ్య ఆధ్వర్యంలో మంగళవారం వదిలారు. ఈ సందర్బంగా చంద్రయ్య మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఆర్థికంగా స్థిరపడేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం తగు సహాయ సహకారలు అందిస్తోందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసచారి, సొసైటీ డైరెక్టర్ జిల్లా మహేష్‌బాబు, ముదిరాజ్ సంఘం నాయకులు లస్కరి శ్రీనివాస్, మన్నె చంద్రశేఖర్, రాజు, చిన్న, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 100 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు స్థల పరిశీలన

**పాపన్నపేట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవానిమాత ఆలయంలో 100 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ది పనుల నిర్మాణానికిగాను మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు ఎస్ఈ మల్లికార్జున్ పర్యవేక్షణలో స్థలాన్ని పరిశీలించారు. ఆలయ పరిసరా లను కలిగి తిరిగాడుతూ స్థలాలను పరిశీలించారు. ఆలయ చుట్టూ గిరి ప్రది క్షణలు, బోనాలు ఒడిబియ్యం సమర్పణ, కుంకుమార్చన చేసేందుకు మండ పాలు, భక్తులకు వసతి సత్రాలు, స్నానఘట్టాలు, భక్తులు సేదతీరేందుకు ఉద్యా నవనం, అన్నదాన సత్రాలు, మురుగు కాల్వల వ్యవస్థ, ఆలయ మండపం వైశాల్యం పెంపు, రాజగోపురం నుంచి ఆలయ వరకు రేకుల దోమ్, భక్తుల లగేజి, పాదరక్షల భద్రపర్చేందుకు సౌకర్యాలు, ప్రసాద తయారీ శాల, శౌచాలయాలు, తాగునీటి వసతి తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. వాస్తుకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో డీఈఈ ఓం ప్రకాశ్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డ, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండుగంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**మరో వ్యక్తి పరారీ**

**జోగిపేట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రహస్యంగా ఎండు గంజాయిని సరఫరా చేస్తున్న వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన మంగళవారం అల్లాదుర్గం పోలీసు ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ఎండు గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులపై కేసు ఎస్ఐ పోలీసుల కథనం ప్రకారం... అల్లాదురం మండలంలోని ఐబి చౌరస్తా వద్ద ఎండు గంజాయిని సరఫరా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో ఐబి వంతెన కింద అనుమానాస్పదంగా తిరిగాడుతున్న రేగోడు మండలం పెద్దతండాకు చెందిన పాల్యా సామ్లా నాయక్‌ను అదుపులోకి తీసుకుని అయిదున్నర కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వసంత్ పెద్ద తండాకు చెందిన వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.


హుసెల్లిలో బిసికమ్యూనిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న మాణిక్‌రావు

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** న్యాల్‌కల్ మండలంలోని హుసెల్లి, చీకుర్తి గ్రామాల్లో కొత్తగా నిర్మించిన బిసికమ్యూనిటీ, పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు టిఎస్ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. హుసెల్లిలో 14 లక్షల ఎస్‌డిఎఫ్, సిబిఎఫ్ నిధులతో బిసికమ్యూనిటీ భవనం, చీకుర్తిలో 13లక్షల ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులతో పంచాయతీ భవనాలను నిర్మించగా ఎమ్మెల్యే ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే,చైర్మన్‌లను ఆయా గ్రామ బిఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు పూలబొకేలు అందించి ఘనస్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో హుసెల్లి, చీకుర్తి గ్రామాల సర్పంచ్‌లు సుధారాణి వెంకట్‌రెడ్డి, సరోజిని భూమారెడ్డి, ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, బిఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు రాజేందర్‌రెడ్డి, అడివిరెడ్డి, బస్వరాజ్‌పాటిల్, లింగారెడ్డి, రత్నం, పాండురెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బెర్ల నిరంజన్‌రెడ్డి, మారుతి, సంగారెడ్డి, శేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, అమీర్, మజీద్, పీటర్ రాజు, చంద్రన్న, వీరారెడ్డి, రవి, హనీఫ్, మల్లన్న, బసయ్య, భీమ్‌రావు, ఇస్మాల్‌సాబ్, అనిల్ వినోద్, ఇమ్రాన్, రామకృష్ణా రెడ్డి, గోపాల్‌రెడ్డి, నర్సారెడ్డి, అశోక్ మహారాజ్, మోహన్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం


అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న చింత ప్రభాకర్

**సంగారెడ్డి సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి మంగళవారం సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 5 లక్షల ఎమ్మెల్సీ, 2లక్షల మండల గ్రాంట్ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామం దర్గా అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలని వినతి మేరకు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ కుందేన రాజు, ఎంపిటిసి సభ్యులు సునీతసుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కృపాకుమార్, రైతుబంధు అధ్యక్షులు పట్లోళ్ల అమరేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అరిఫోద్దిన్, సర్పంచ్‌లు, నాయకులు శేఖర్, లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, నరేష్ గౌడ్, పేట శ్రీనివాస్, శివరామ్, మస్కూరి రాములు, రాజు, యాదగౌడ్, వర్కల రాజు, వెంకటరామిరెడ్డి, నానిగౌడ్, అశోక్, గొల్ల సంగన్న, చోటు మియా, రవి ఆంజనేయులు, గణేష్, కామిల్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యేకు యజమానుల వినతి


మహిపాల్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న ఫ్లాట్ యాజమానులు

**సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** లేఅవుట్ ప్లాట్‌లుగా 1980 లో రిజిస్ట్రర్ అయి, 1982లో వ్యవసాయ భూమి నుంచి నివాస స్థలాలుగా ప్రభుత్వం ఆమోదం పొందిన స్థలంలో హుడా అధికారులు స్థలం తమదని మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారని, తమ భూమి తమకు దక్కేలా చర్యలు తీసుకోవాలని ప్లాట్ యజమానులు మంగళవారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ప్లాట్ యజమానులు మాట్లాడుతూ సదరు భూమి టైటిల్ మా పేరుతోనే ఉందని, హుడా అధికారులు 2014లో కోర్టుకు వెళ్లగా స్థలం హుడాది కాదని తీర్పు ఇచ్చినట్లు గుర్తు చేశారు. 2022లో సైతం మరో మారు కోర్టు ఇదే తీర్పును వెలువరించినట్లు పేర్కొన్నారు. కోర్టు తీర్పును హుడా అధికారులు దిక్కరిస్తూ సదరు స్థలంలో శాశ్వత మొక్కలు నాటేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హుడా అధికారులను ఆపుతూ తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి వినతి పత్రం అందచేసి వినతి చేసినట్లు పేర్కొన్నారు.

## రుక్మాపూర్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళం

**సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** న్యాల్‌కల్ మండలం రుక్మాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు బిఆర్ఎస్ మండల మాజీఅధ్యక్షుడు ఎల్‌చెల్ నర్సింహారెడ్డి మంగళవారం రూ. 50 వేల విరాళాన్ని విగ్రహం ఏర్పాటు కమిటీ బాధ్యులకు అందచేశారు. కార్యక్రమంలో మిర్జాపూర్(ఎన్), టేకూర్ గ్రామాల సర్పంచ్‌లు మల్లారెడ్డి, అమీర్, ముంగి మాజీ సర్పంచ్ అశోక్, రుక్మాపూర్ రైతు కో–ఆర్డినేటర్ రాజు, నాయకులు నర్సింహారెడ్డి, తుకారం, ఎం.యాదగిరి, జి దత్తురెడ్డి, జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా చింత ఆనంద్‌కుమార్

**సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా చింత ఆనంద్‌కుమార్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం సదాశివపేలోనిలోని చేనేతే కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి సంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డెవలప్‌మెంట్ అధికారి లలిత, ఏఈఓ హేమలత హాజరుకాగా అధ్యక్షులు చింత గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సంఘం అభ్యున్నతికి మగ్గాలు నడిపించేందుకు శిక్షణ ఇప్పించాలని, లూమ్‌లు కొత్తవి ఇప్పించాలని సభలో సభ్యులు అధికారుల దృష్టికి తెచ్చారు. సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన చింత ఆనంద్‌కుమార్‌ను, అధికారులు విజయలక్ష్మి, లలితలను సంఘం ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సత్కరించారు. సంఘం అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తానని చింత ఆనంద్‌కుమార్ హామీచేశారు. ఈసందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గడీల గణేశము, చిలువేరి వెంకటేశం, పోల ప్రభు కుమార్, చిలువేరి రవికుమార్, చిలువరి రచన, చింత ఆదర్శ్, వెంకటాపూరం నగేష్, మునిపల్లి విశ్వనాథం, పాస్కంటి మల్లేశం, అంబటి విశ్వనాథం, మనోహార్, గుజ్జరి ఆంజనేయులు, నాని, సిద్దన్న, మేకల ఈరప్ప, రుమాండ్ల రాజు, కొంగరి ప్రభు, రజనీకాంత్, మధునాల, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

# దుబ్బాకలో శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఫ్లెక్సీల ఏర్పాటు..కాంగ్రెస్‌లో కలకలం

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా గత ఉప ఎన్నికలలో పోటీచేసి ప్రస్తుత నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జిగా కొనసాగుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డితో పాటు పిసిసి ప్రధాన కార్యదర్శి పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి, అధికార ప్రతినిధి కత్తి కార్తీకలు టికెట్ అశిస్తున్నారు. దుబ్బాక ఉప ఎన్నికలు జరిగిన అనంతరం కాంగ్రెస్ఇంచార్జిగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ పార్టీ పిలుపు మేరకు చేపడుతున్న ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్నారు. ఇటీవల గత మూడు నెలలుగా నియోజకవర్గంలో వంద రోజుల పాటు పాదయాత్ర నిర్వహించి ప్రజలకు చేరువయ్యారు. కాంగ్రెస్ టికెట్ అశిస్తూ మరో నాయకురాలు కత్తి కార్తీక ఆరునెలలుగా దుబ్బాకలోనే మకాంవేసి తన అనుచరవర్గాన్ని ఏర్పాటు చేసుకొని నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. అలాగే బాధిత కుటుంబాలను పరామర్శించి ఒదార్పాతు అర్థిక సహాయం అందిస్తు వస్తున్నారు. నియోజకవర్గంలో



మండలంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

బీసీ సామాజిక వర్గానికి చెందిన గౌడ కులస్తుల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నంచేస్తూ పావులు కదుపుతున్నారు. గడిచిన సాధారణ ఎన్నికలలో పాటు ఉప ఎన్నికల్లో టికెట్ అశించి భంగపడిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పన్యాల శ్రవణ్‌కుమార్ రెడ్డి గత కొన్నేళ్లుగా నియోజకవర్గంకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్ర చేగుంటకు వచ్చిన సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం తన అనుచర వర్గంతో కలిసి నియోజకవర్గంతో పర్యటిస్తూ వస్తున్నారు. అనూహ్యంగా నియోజకవర్గంలోని అయా మండల కేంద్రాల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని చెబుతూ మంగళవారం ఫ్లెక్సీల ఏర్పాటుతో కాంగ్రెస్ పార్టీలో కలకలం రేగింది. ప్రస్తుతం పార్టీ ఇంచార్జిగాఉన్న చెరుకు శ్రీనివాస్‌రడెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి కత్తి కార్తీకలను కాదని శ్రవణ్ కుమార్‌రెడ్డికి టికెట్ ఇస్తారని పార్టీ వర్గాల్లో ఇటు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. అంగ బలం అర్థబలం దండిగా ఉన్న సౌమ్యుడు, వైద్యుడైన పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి అనూహ్యంగా కాంగ్రెస్ అభ్యర్థిగా ముందుకు వస్తారని పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు దుబ్బాక కాంగ్రెస్ మూడు ముక్కలాటగా ఉండగా ప్రస్తుతం శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఫ్లెక్సీల ఏర్పాటుతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో కలకలం రేగుతుంది.


మాట్లాడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజిత

## హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి : ప్రిన్సిపాల్ రజిత

**జోగిపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న జోగిపేట ఎస్సీ బాలుర వసతిగృహం వార్డెన్, వాచ్‌మెన్‌లపై చర్యలు తీసుకోవాలని జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజిత కోరారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె హాస్టల్ విద్యార్థులతో కలిసి మాట్లాడుతూ హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కళాశాలలో చదువుకుంటూ పక్కనే ఉన్న ఎస్సీ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులను, వార్డెన్ ఇబ్బందులు పెడుతున్నారని, స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తు చేయనివారికి భోజనం పెట్టనని విద్యార్థులను వెళ్లగొడుతున్నారని తెలిపారు. హాస్టల్ వార్డెన్, వాచ్‌మెన్‌ల వైఖరితో విద్యార్థులు కళాశాల నుంచి వెళ్లిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దంటూ హాస్టల్ వార్డెన్‌కు ఫోన్‌లో మాట్లాడితే ఆయన నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని అన్నారు. వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు.

## అక్టోబర్ 8 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె


మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని మెదక్ మున్సిపల్ కమీషనర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు 21 వేల రూపాయల వేతనం ఇస్తున్నట్లుగా తెలంగాణ ఇవ్వాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ కార్డులను అందించాలని, ఆదివారం, పండుగ సెలవుల్లో 8 గంటల పనిదినాన్ని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 8 వరకు సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెబాట పడతామని 13 డిమాండ్‌లతో మున్సిపల్ కార్మికులతో పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ మల్లయ్య, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎంపిపి

**కొల్చారం, సెప్టెంబర్26 ప్రభాతవార్త :** మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని కొల్చారం ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొల్చారంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ మంజుల కాశీనాథ్ మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రజినితో కలిసి మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంజుల కాశీనాథ్ మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ పంచాయితీలకు 15 లక్షల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. చెరువుల్లో చేప పిల్లలను పెంచి మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉమా రాజాగౌడ్, ఎంపీటీసీ అరుణ కృష్ణాగౌడ్, ఉప సర్పంచి నింగోళ్ల చెన్నయ్య, మండల ప్రజా పరిషత్ సూపరింటిండెంట్ విఠల్ నాయక్, జూనియర్ అసిస్టెంట్ రాకేష్‌గౌడ్, గ్రామ కార్యదర్శి అంజయ్య, కాశీ, మత్స్యకారులు దొంకెన దుర్గయ్య, పార్థిగారి శేఖులు, మల్లయ్య, నెర్రెళ్ల వెంకటశం, మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మంజుల కాశీనాథ్

## శివ్వంపేట ఎంపీడీవోగా భారతి

**శివ్వంపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** ప్రతినిత్యం అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా సేవలు అందిస్తానని నూతనంగా నియామకమైన మండల అభివృద్ధి ఎన్.భారతి మంగళవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సకాలంలో అర్హులకు అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తమ శాఖలో పని చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు అందిస్తూ సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటానని ఎంపీడీవో భారతి స్పష్టం చేశారు. సకాలంలో గ్రామాలకు వెళ్లని గ్రామ కార్యదర్శులపై తప్పకుండా చర్యలు తీసుకుంటానని ఆమె స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పాటు స్థానిక ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఆదేశాల ప్రకారం పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. గ్రామాల్లోని ప్రజలు ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైనా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటిండెంట్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహావిష్కరణ


చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే , కార్పోరేటర్లు

**సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సండే మార్కెట్‌లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఐలమ్మ జయంతి పర్వదినమైన మంగళవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మించిన వీరభద్ర సంఘం, ముదిరాజ్ సంఘం, నాయి బ్రాహ్మణ సంఘాల భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మహానీయుల చరిత్రను భావి తరా లకు తెలియపర్చాలన్న ఉద్దేశంతో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు బూరుగడ్డ పుష్పనగేష్, సింధూ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య యాదవ్, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్దివినాయుడికి పూజలు

**సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలోని ఈ కోవాలి వెంచర్‌లో కొలువుదీరిన పార్వతీ దేవి తనయుడు, ప్రథమ పూజలందుకునే వినాయకుడు భక్తులతో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లంబోదరుడిని దర్శించుకునేందుకు మండలంలోని ఆయా గ్రామాలతో పాటు సదాశివపేట పట్టణంలోని ఆయా వార్డులకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న కార్పొరేటర్

**సంగారెడ్డి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని రామచంద్రాపురంలోని భారతీ నగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ నగర్, ఫెన్సింగ్ ఏరియాలో కొలువుదీరిన తొలిపూజలందుకునే పార్వతీ దేవి తనయుడు ఏకదంతుడిని కార్పోరేటర్ వి సింధూ ఆదర్శ్‌రెడ్డి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ పాటి సత్యనారాయణ, నాయకులు దేవేంద్రచారి, నరేష్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్, బిజెపి నాయకులు

**సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్‌కల్‌లో బిఆర్ఎస్, బిజెపి 4, 12వ వార్డుల సభ్యులు, 3వ వార్డు మాజీ సభ్యులు, బుడగ జంగం నాయకులు గోపాల్‌లతో పాటు బిఆర్ఎస్ నాయకులు వడ్ల సత్తయ్య, వార్డు సభ్యులు మంగలి రాజు, మేతరి సరిత, ఈషోజిపేట పార్వతమ్మ, మాజీ వార్డు సభ్యులు మంజుల, మేతరి శ్రీనివాస్, మంగలి గోవింద్‌లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె విఠల్ ఆధ్వర్యంలో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయా పార్టీల నాయకులను దామోదర్ రాజనర్సింహా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


మాజీ ఉపముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

# గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వం గుర్తింపు : ఎమ్మెల్యే

**జోగిపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** తెలంగాణలో నూతన క్రీడావిధానంవల్ల గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు గుర్తింపు లభిస్తుందని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు.మంగళవారం జోగిపేటలోని ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్కూల్ ఫెడరేషన్ ఖోఖో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో అందిస్తున్న పలు సౌకర్యాల వల్ల విద్యార్థులు చదువులోనేకాకుండా క్రీడల్లోనూ రాణిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు మంచి ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో విద్యార్థులకు ఉదయం నుంచి రాత్రి పడుకునే వరకు మొబైల్ ఫోన్లకు బానిసలుగా మారుతున్నారని, దీనివల్ల శారీరక శ్రమలేక త్వరగా అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. క్రీడలవల్ల దేహధారుఢ్యంతోపాటు ఆరోగ్యంకూడా బాగుంటుందన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పనకే పెద్దపీట


ఖోఖో ఆడుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

వేశామని, రాబోయేరోజుల్లో క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. జోగిపేట పాఠశాల క్రీడామైదానం జిల్లా స్థాయి క్రీడలకు వేదికవటం తనకు సంతోషాన్ని కలిగిస్తుందని, ఈ మైదానాన్ని భవిష్యత్తులో మినిస్టేడియంగా తీర్చిదిద్దుకుందామని పేర్కొన్నారు. ఇకపోతే జోగిపేట క్రీడామైదానం నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయిస్తానని ఆయన అన్నారు. అనంతరం ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ జి. మల్లయ్య, కమీషనర్ తిరుపతి, పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు మాణయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** చాకలి ఐలమ్మ జయంతిని మంగళవారం జహీరాబాద్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, టిఎస్ ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్, ఇఎస్ ఎస్‌సి సిడిసి చైర్మన్ నరోత్తం, రాష్ట్ర బేవరేజ్ కార్పోరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, ఎంపిపి అంజమ్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవిందర్, మాజీ అధ్యక్షులు ఎల్‌చెల్ నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవికుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

**పుల్కల్‌లో...**

**సంగారెడ్డి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రవణ్‌కుమార్, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసచారి, సొసైటీ డైరెక్టర్ జిల్లా మహేష్ బాబు, పుల్కల్ ఎస్ఐ విజయ్‌కుమార్ మండల రజక సంఘం అధ్యక్షులు నర్సింలు, గ్రామ అధ్యక్షులు చాకలి పాండు, సభ్యులు భాగయ్య, రాములు, భాస్కర్, రాజు, శ్రీశైలం, ప్రభాకర్, శివప్రసాద్, యాదయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

**కొల్చారం, సెప్టెంబర్26 ప్రభాతవార్త:** భవాని యూత్ అసోసియేషన్ 10వ వార్షికోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని కొంగోడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి సర్పంచి మంజుల సత్యనారాయణగౌడ్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుమంత్ కుమార్‌గౌడ్, సభ్యులు వేణుగోపాల్‌గౌడ్, అశోక్, నాగరాజు, వికాస్, నరేష్, నిఖిల్, సాయికుమార్, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు, నాగరాజు

**నర్సాపూర్, సెప్టెంబర్ 26.ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న మున్సిపల్ వేతనాలు తెలంగాణాలోనూ అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ వర్కర్స్‌ను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ వేతనాలు 21 వేలు ఇస్తున్నట్లు తెలంగాణాలోనూ ఇవ్వాలన్నారు. మొదటి ప్రాధాన్యతనిచ్చి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలన్నారు. అలాగే కార్మికులకు ఈఎస్ఐ, ఫిఎఫ్ కార్డులను అందించి ఆదివారం, పండగ రోజులలో సెలవులు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 8వ తేదీలోగా సమస్యలు పరిష్కరించని పక్షంలో సమ్మె బాట పడతామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పుష్ప, మున్సిపల్ అధ్యక్షుడు రాములు, అశోక్ లచ్చయ్య, అనిత, పోచయ్య, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొల్చారం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దేవుని వెంకటాపూర్ గ్రామంలో నెల్లి సంగమేశ్వర్ ఆదివారం ఇంటి పై నుండి జారి పడటం వల్ల తలకు తీవ్ర గాయాలు కావడంతో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మండల జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఏ కార్యకర్తకు ఆపద వచ్చినా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచి నెల్లి కిష్టయ్య, గ్రామ యువత అధ్యక్షులు కన్నబోయిన మహేష్, సభ్యులు పోచయ్య, సత్తయ్య, రమేష్, శ్రావణ్, వెంకటేశం, సత్తయ్య, శ్రీశైలం, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రుస్తుంపేటలో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

**నర్సాపూర్, సెప్టెంబర్ 26.ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుస్తుంపేటలో మంగళవారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం గ్రామంలో ప్రతిష్ఠించిన అన్ని వినాయకులను ఒకే రోజు ఒకేసారి నిమజ్జనం నిర్వహించడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయబాస్కర్‌రాజు,ఎంపిటీసీ గుర్రాల అశోక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుర్రాల మల్లేషం, బిఆర్ఎస్ నాయకులు ఈటూరి శివకుమార్, మాజీ సర్పంచ్ ఈటూరి శ్రావణీ శంకర్ గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామదండు యువజన సంఘంకు సౌండ్‌సిస్టమ్ బహూకరణ

**జోగిపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** అందోలు–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని పదమూడో వార్డుకు చెందిన శ్రీరామదండు యువజన సంఘంకు వార్డు కౌన్సిలర్ రంగ సురేష్‌గుప్త రూ.25వేల విలువచేసే సౌండ్‌సిస్టమ్‌ను అందచేశారు. ఇందులో ఆంప్లిఫయర్, స్పీకర్లు, మౌత్‌పీస్‌లు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ఏర్పాటుచేసే వినాయక మండపం కోసం సౌండ్ సిస్టమ్‌ను అందచేసినట్లు కౌన్సిలర్ రంగ సురేష్ తెలిపారు.

## రక్తదాన శిబిరం ప్రారంభం

**రామయంపేట,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, మెదక్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర శాఖ జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ మెదక్ శాఖ అధ్యక్షులు శ్రీ రాజర్షి షాల ఆదేశానుసారం జిల్లా ప్రభుత్వ రక్త నిధి కేంద్రం, మెదక్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను రామాయంపేటలో ప్రారంభించారు. రక్తదాన వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను యువతి, యువకులకు రెడ్ క్రాస్ అధ్యక్షులు లయన్ డా,, ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, లింబాద్రిలు వివరించగా 23 మంది స్వచ్చందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హరిప్రియ, మణికంఠ, రవికుమార్, రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డిజి శ్రీనివాస శర్మ, మెనేజ్‌మెంట్ సభ్యులు దామోదరావు, కైలాసం, సతీష్‌రావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.